## కాలమేవాటనికథ

సుధాకర్ ఒక కాలేజి లెక్చరర్. అధునాతన పద్ధతుల్లో విద్యాబోధన చెయ్యాలనేది అతని జీవితాశయం. అమెరికా-జపాన్ వంటి విదేశాలలో కళాశాలల్లోనూ విశ్వవిద్యాలయాల్లోనూ పాఠాలు చెప్పడం-విద్యార్థులకు ప్రశ్నలు వెయ్యడం వాళ్ళ తప్పు చెబితే కరక్టు చెప్పేందుకు సహాయం పడడం-పరీక్షలు నిర్వహించడం. పేపర్లు దిద్దడం వంటి పనులన్నీ కంప్యూటర్లే నిర్వహిస్తూండగా- మనదేశంలో పాతరాతియుగంలోలా ఇంకా క్లాసు కు వెళ్లడం-రోజూనోరు నొప్పిపుట్టేలా పాఠాలు చెప్పడం-విద్యార్థుల్ని కంట్రోలుచెయ్యడం-ఓహ్ ఇదంతా ఓట్రాష్! ఓ హెల్.

వైజ్ఞానిక పరంగా మనదేశం అంత పురోభివృద్ధి సాధించక పోయినా మనమూ మనపరిధిలో




ఆధునిక పద్ధతుల్లో విద్యాబోధన చెయ్యవచ్చు అన్న నిశ్చయానికొచ్చాడు సుధాకర్. ఆ మరునాడే తన ఆలోచన అమలుపరిచాడు.

క్లాసులో చెప్పవలసిన మూడు గంటల లెక్చర్ తన నేషనల్ పేనాసోనిక్ టేపురికార్డరు మీద రికార్డు చేశాడు. టేపురికార్డరు తీసుకువచ్చి క్లాసు రూంలో ఆన్ చేశాడు. ధారావాహికలా సాగిపోతోంది తన లెక్చర్. అతని మనసెంతో తేలిగ్గా వుందిప్పుడు. విజిల్ వేసుకుంటూ కాలేజీ నించి బయటపడ్డాడు. విక్రమ్‌లో విడియో పిక్చర్ 'వండర్ వరల్డ్' చూశాడు. డార్విన్‌లో లంచ్ తీసుకున్నాడు.

హుషారుగా కాలేజీకి బయలుదేరాడు.

క్లాసురూంలోకి అడుగుపెట్టి అక్కడి దృశ్యం చూసి అవాక్కయిపోయాడు.

అక్కడ విద్యార్థులకు బదులుగా వాలా టేప్ రికార్డర్స్ తన లెక్చర్ని రికార్డు చేస్తున్నాయి.

అంగర శ్రీదేవి,
విశాఖపట్నం

చేత అక్కడ చల్లగాఉంది.

రివాల్వింగ్ కుర్చీలో కూర్చుని ఏదో ఫైలు తిరగేస్తున్నాడు ఒక ఆసామీ లోపలకు వచ్చిన ఆకారాలను చూడగానే ఫైలు మూసి, సోఫాలో కూర్చోమన్నాడు.

"గుడ్ మార్నింగ్ సార్! ఇంకా మావాళ్లు ఎవరూ రాలేదా" అని అడుగుతూ చూపించిన సోఫాలో కూర్చున్నాడు రాఘవయ్య.

"ఇంకా ఎవరూ రాలేదు, మీరే మొదట" అంటూ మూర్తివైపు చూసి "కొత్తగా వచ్చినట్టున్నారు." అన్నాడు అతను.

"అవునండీ" అన్నాడు మూర్తి.

"సరే! వాళ్లు వచ్చేదాకా మీరు కాస్త జనాల్ని కంట్రోలు చెయ్యండి" అన్నాడు అతను.

"వస్తామండీ" అని బయటకి వచ్చారు ఇద్దరూ...

"ఈయనే ధియేటరు ప్రొప్రయిటరు" అన్నాడు మూర్తితో రాఘవయ్య.

"ఓహో" అన్నాడు మూర్తి.

"రాత్రిళ్లు ఇంటికి వెళ్లడు, తప్ప తాగేసి రాత్రిళ్లు నానా హంగామా చేసేస్తాడు, వర్కర్స్ని కొట్టేస్తాడు. బోలెడంత డబ్బు, ఇద్దరే పిల్లలు, ఆ యిద్దరూ ఆడపిల్లలే, ఒక్కర్తికి పెళ్లి అయిపోయింది. మరొకర్తి ఉంది. దాని సంగతి తెలీదు." అని మూర్తికి, అడగక పోయినా ప్రొప్రయిటరు గురించి వివరించేసాడు రాఘవయ్య.

"వాడు", "అది" అనే ఏకవచన ప్రయోగానికి ఆ ప్రొప్రయిటరు ఎంత పబ్లిసిటీ చెందాడో ఊహించాడు మూర్తి.

ఇద్దరూ లోపల్నించి బయటకు వచ్చారు.

జనాలు లైన్‌లో తోసుకుంటున్నారు. కొందరు అరుస్తున్నారు. మరి కొందరు అంత రష్‌లోకుమ్ము కుంటూ తొక్కుకుంటూ టిక్కెట్టు కోసం కష్టపడలేక, మొదటిసారి కావడంతో లైన్‌లో నిల్చోలేక బయటకి వచ్చేస్తున్నారు. ఛాన్సు దొరికితే చాలు ఆ లైన్‌లోకి దూరి పోదాం అని మరికొందరు ఎదురుచూస్తున్నారు.

అవన్నీ పట్టించుకోలేదు రాఘవయ్య పొడుగ్గా తెల్లగా ఉన్న సుమారు ఒక పాతికేళ్ల యువకుడిని లైన్‌లోనించి తీస్కొచ్చాడు.

"ఈడే మన రాంబాబు తమ్ముడు మురళి." అని మూర్తికి పరిచయం చేసాడు.

"ఈడే" అన్న సంబోధనకు ముఖం అదోలా పెట్టుకుని "నమస్కారమండీ" అన్నాడు మురళి.

"ఏంచేస్తున్నావోయ్" అని మూర్తి అడిగాడు.

"బీకామ్ చదువుతున్నానండి" అన్నాడు మురళి.

"ఉదయాన్నే ఎవరి మొహం చూసేవు నాయనా" అని మనసులో అనుకున్నాడు మూర్తి.

రాఘవయ్య అందుకోవటంతో ఇక అప్పటికే వాళ్ల యిద్దరి సంభాషణకి ఆటంకం ఏర్పడింది.

"సరే టిక్కెట్లు ఇచ్చే వేళకి నేను నిన్ను కలుస్తాను, నాకు కనపడు!! అన్నాడు రాఘవయ్య.

"సరే" అని "వస్తానండి" అంటూ మూర్తికి చెప్పి వెళ్లిపోయాడు రాంబాబు తమ్ముడు మురళి.

కొంచంసేపటికి మిగిలిన బందోబస్తు వచ్చింది. అందరూ ఆఫీసులోకి వెళ్లి బయటకు వచ్చారు. తరువాత రంగంలోకి దిగిపోయారు. రాఘవయ్య, మూర్తి వేరు వేరుగా అయిపోయారు.

తొమ్మిదీ నలభైఅయిదు నిమిషాలకు సినిమా మొదలుపెట్టాలి గంట ముందుగా టిక్కెట్లు ఇస్తారు. సమయం మెల్లిగా ఆ గంట ముందుకి దగ్గరవుతున్నాది. క్రమంగా జనాలు కూడా పెరిగిపోయారు...

తొమ్మిదికి ఇంకా పదినిమిషాలున్న దనగా టిక్కెట్లు యివ్వడం మొదలు పెట్టారు. జనాలలో కలవరం మొదలయింది. మరొక అరగంటలో హౌస్‌ఫుల్ అయిపోయింది.

హోరుమన్న సముద్రఘోషలాగ టిక్కెట్లుదొరకని జనాలు నిరుత్సాహంగా నిట్టూర్చారు. బెల్లం మీద పట్టిన చీమల్ని ఒక్కసారి దులిపినట్టు బుకింగులు దగ్గరనుంచి జనాలు బిలబిలమంటూ వచ్చేస్తున్నారు.

తొమ్మిది ఇరవైఐదుకి మురళి ధియేటరుకి వచ్చారు ఆహారంకోసం వెతికే డేగలాగ అతని కళ్లు రాఘవయ్య కోసం వెతికాయి.

ధియేటరు లోపలినుంచి ఇంకో పోలీస్‌తో ఏదో మాట్లాడుతూ బయటకు వస్తున్నాడు రాఘవయ్య.

(ఇంకా ఉంది)